# రిహార్సల్

— ఎస్. సావిత్రీమోహనహరి

వెన్నెల రాత్రి.

ఇరుగూ పొరుగువారు ఆరుబయట కూర్చొని ముచ్చట్లు పెట్టుకుంటున్నారు.

వాళ్ళందరు ఏమనుకుంటారోనని బిక్కు బిక్కు మంటూ శ్రీలక్ష్మి అతన్ని అనుసరిస్తూ ఓ ఇంట్లోకి అడుగుపెట్టింది.

"వద్దండి. నాకెందుకో భయంగా వుంది." అంది.

"నీ—ఎంకమ్మా! నేనుండగా నీకెందుకే భయం? ఈ దెబ్బతో నటనలో నేను "బందా"—"స్థానం" వారి స్థాయిలో ఎదిగిపోవాలి. అంతే."

జారిపోతున్న ఖాకీ నిక్కర్ని పైకి లాక్కుంటూ ఆ గదిని తన రిహార్సల్ కి అనువుగా అమర్చటం మొదలెట్టాడు— పోలీసు బ్రహ్మానందం.

పోలీసు బ్రహ్మానందానికి నాటకాల పిచ్చి. చదువుకునే రోజుల్లో స్వయంగా నాటికలు రాసి, హీరో వేషం వేస్తూ ఎన్నో ఫస్ట్ ప్రైజులు కొట్టుకున్నాడు. ఇంతకాలానికి దేవదాసు కనకాలగారు టీ.వీ. నాటకంలో పోలీసుపాత్రకి అవకాశమిస్తే తెగ సంబరపడిపోయాడు.

పైగా అది రేప్ చేసే సీను!

ఆయన్ని మెప్పించాలంటే ముందు రిహార్సల్ చేసుకోవాలి. అందుకోసం తన భార్య శ్రీలక్ష్మిని ఎన్నుకున్నాడు.

ఇంట్లో అందరిముందు అలాంటి రిహార్సల్ చేయటం వల్లకాదు కాబట్టి బ్రహ్మచారి, పోలీసు బాబూమోహన్ ఇంటిని ఎంచుకున్నాడు.

అతను నైట్ డ్యూటీలో ఉన్నప్పుడు భార్యని మరీమరీ బతిమిలాడి మూడుమైళ్ళు నడిపించుకొచ్చాడు.

'చూడు,లక్ష్మీ! నేను నీ మొగడ్నని మరచిపో. నిన్ను కసికసిగా దగ్గరకు లాక్కుంటాను. నీ చీరని వూడబెరుకుతా. జాకెట్ని చింపేస్తా. అప్పుడు—నువ్వు "రక్షించండీ. రక్షించండీ..." అంటూ గట్టిగా అరవాలి. నువ్వెంత గట్టిగా అరుస్తూ ప్రతిఘటిస్తుంటే నా ఏక్షన్ అంత పకడ్బందీగా వుంటుంది. గుర్తుంచుకో. రెడీ..." అన్నాడు.

ఆమె సిగ్గుపడుతూ తలూపింది.

పక్కింటి వాళ్ళు వింటే ఏమనుకుంటారో అన్న సందేహం ఆమె మనసులో కందిరీగలా కుట్టోంది.

బ్రహ్మానందం ఆమె దగ్గరకు వెళ్ళాడు. ముక్కుపుటలు ఎగరేస్తూ, కళ్ళు పెద్దవిగా చేస్తూ చటుక్కున ఆమెని దగ్గరకు లాక్కున్నాడు.

శ్రీలక్ష్మి కెవ్వున అరిచింది.

"అబ్బ. ఇంత మొరటుగానా" అంది.

బ్రహ్మానందం యాక్షన్ మూడ్లో లీనమైపోయాడు.

ఆమె చీరెని స్ర్రున లాగిపారేశాడు.

"హమ్మో!" అంది శ్రీలక్ష్మి.

అతను అదేమీ పట్టించుకోవటంలేదు.

ఆమె జాకెట్ని పట్టుకుని పరపరా చింపేశాడు.

వేసుకున్న కొత్త జాకెట్ చిరిగినందుకు ఆమెకి నిజంగానే ఏడుపు వచ్చేసింది.

"షవ్వా!ఏమిటిదీ? కొత్త జాకిట్ చింపేశారు. మీ రిహార్సల్ పాడుగాను. నాకొద్దు నేనింటికి వెళ్ళిపోతాను" అంది — కన్నీళ్ళు ఆపుకుంటూ.

"ఏయ్ ! నేను చెప్పినట్లు కేకలు వేయ్ ..."

అతను శ్రీలక్ష్మిని పచ్చిపచ్చిగా తన గాఢ పరిష్వాంగంలో బంధించాడు. అతని ఛాతితో ఆమె కల్లు ముంతల్లాంటి వక్షోజాలు ప్రెస్ అయిపోతున్నాయి.

ఆమె ఇహ తప్పదనుకుంది.

"రక్షించండీ! రక్షించండీ! ఈ దుర్మార్గుడు నా శీలాన్ని దోచుకుంటున్నాడు" అంటూ గట్టిగా అరిచింది.

బ్రహ్మానందంలో యాక్షన్ తారాస్థాయికి చేరుకుంటోంది. ఆమె సన్నని కందిరీగలాంటి నడుంచుట్టు చేతులేసి అమాంతంగా ఎత్తుకుని నేలమీదికి పడేశాడు.

"అహమ్మా!" నిజంగానే బిగ్గరగా అరిచిందామె.

అతను విరిగిన మానులా తన భారీ శరీరాన్ని ఆమె మీదికి వేసేశాడు. ఆమె అధరాలను అందుకుని కసుక్కున కొరికేశాడు.

శ్రీలక్ష్మి బాధగా మూలిగింది.

పెదవులు మంటపుడుతుంటే "ఛీ. వదలండి" అంది.

"అలాకాదే. అసహ్యించుకుంటూ నన్ను తోసేస్తూ అరుస్తుండాలి. మరచిపోతున్నావ్."

శ్రీలక్ష్మి ఈసారి చాలా బిగ్గరగానే అరిచింది.

ఆమె అలా అరుస్తుంటే—పక్కింటివాళ్ళు వచ్చి తలుపులు బాదుతుంటే— బ్రహ్మానందం వినిపించుకోలేదు. ఆమె అరటిబోదెల్లాంటి కాళ్ళని పట్టుకుని తనవైపుకి లాక్కుంటున్నాడు.

అప్పుడు—

తలుపులు విరిగిపడిపోయాయి. బిల బిలమంటూ జనంలోపలికి వచ్చేశారు. లోపలి దృశ్యం వాళ్ళకి హృదయవిదారకంగా కనిపించింది.

వాళ్ళందరూ ఆవేశంతో ఊగిపోయారు.

ఒక్కుమ్మడిగా పోలీసు బ్రహ్మానందం మీద పులుల్లా పడ్డారు.

బ్రహ్మానందం బిత్తరపోయాడు.



శ్రీలక్ష్మి సిగ్గుతో మొగ్గయిపోయి వీరందకుని మట్టేసుకుంది.

"తన్నండ్రా, నాయళ్ళి! ఈ పోలీసోళ్ళ జులుమ్ రోజు రోజుకి ఎక్కువైపోయింది. కొట్టండి."

అందరు తలా ఒకదెబ్బ వేస్తుంటే ఆల వీధి అంతా ఒకటైపోయింది. ఆ గలాటలో మరో ఇద్దరు బీట్ కానిస్టేబుల్స్ అక్కడికి వచ్చారు.

వాళ్ళు బ్రహ్మానందాన్ని, అతని భార్యని గుర్తుపట్టారు. అతను దెబ్బలు తినకుండా జనానికి అడ్డుగా నిలిచారు.

"నా కొడుకులు వీళ్ళా వీళ్ళు ఒక్కటే. కొట్టండ్రా నా కొడుకుల్ని. పోలీస్ స్టేషన్‌లో రేప్ వేయటం చాలక వీధిలో పడ్డారు, అడ్డగాడిదలు. అసలైన దొంగనాకొడుకులు వీళ్ళే! చూస్తారే మిత్రా. ఎయ్యండి."

వాళ్ళు బ్రహ్మానందంతోబాటు వచ్చిన పోలీసువాళ్ళని చితకబాదేస్తుంటే ఆ సందడిలో... ఆ అలజడిలో శ్రీలక్ష్మి నేర్పుగా భర్త చెయ్యందుకుని బయటకు పరుగెత్తింది.

అలా వాళ్ళిద్దరు ఒగరుస్తూ, రొప్పుతూ, పరుగెత్తుతూ ఓ మైదానంలోకి వచ్చారు.

"మీ తెలివి తెల్లారిపోను. చూశారా? నీ నాటకాల పిచ్చి ఎందాక తెచ్చిందో" అంది.

బ్రహ్మానందం వెనక్కి తిరిగి చూశాడు.

గలాట జరిగిన స్థలం నుంచీ చాలా దూరం వచ్చేసినట్లు గమనించాడు.

అతని ముఖం పచ్చడైపోయింది. ఒళ్ళంతా హూనం చేసేశారు వాళ్ళు.

"ఈ మైదానం మన రిహార్సల్‌కి అనువైన చోటు. మరోసారి రిహార్సల్ వేసుకుందామా?" అన్నాడు ఆశగా, ముక్కుతూ, మూల్గుతూ.

శ్రీలక్ష్మికి తిక్కరేగింది.

భర్త నెత్తిమీద బలంగా ఓ మొట్టికాయవేసి అతని చెయ్యందుకుని ఇంటిమొ ౦ పట్టిందామె.